

మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మా SREECHAKRA NewsTV ని వీక్షించవచ్చు. షేర్, సబ్స్క్రైబ్, లైక్



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను





సంపుటి 10 | సంచిక : 269 | కర్నూలు | శనివారం 01- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే!'



'మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి"

"ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు"


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) తన మనసులోని మాట బయటపెట్టారా?. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ పడాలనుకుంటున్నారా?. జపాన్ పర్యటనకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యల ఆంతర్యం అదేనంటూ చర్చ నడుస్తోంది ఇప్పుడు. మిగతా 2లో

## ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

2016 లో ఒబామా హయాంలోనే ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్


తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం

ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ఫ్లుటోనియం మిగతా 2లో

## 'కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది'




- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు.
- కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.

కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా మిగతా 2లో

## గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు

రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

హైస్పీడ్ రైల్వే కారిడార్లపై ప్రత్యేక దృష్టి

నూతన పోర్టులకు తప్పనిసరిగా రైల్వే కనెక్టివిటీ ఉండాలి

అమరావతి, గన్నవరంలో కొత్త రైల్వే కోచింగ్ టెర్మినళ్లకు ఆమోదం

విజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని సూచన

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు.

సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు.

హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు.

రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మిగతా 2లో

## రైతులు నష్టపోతే ఆదుకుంటాం

సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్

మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.



మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. అయితే రైతులెవరూ ఆందోళన చెందవద్దని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను ముందస్తు ప్రణాళికతో మిగతా 2లో

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు



- వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు
- ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!

సూటి ప్రశ్నలకు సమాధానాలు ఉండవా?

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఒక స్పష్టమైన తేడా ఉంది.

చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు.



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మిగతా 2లో

## బ్రాండిక్స్ సంస్థను ఆదుకునే చర్యలు తీసుకుంటాం

మొంథా తుఫానుపై ఎప్పటికప్పుడు సమీక్ష

అవసరం అయితే ఆర్మీని దించుతాం..

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నాయి.

ఇప్పటికే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టింది.




## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి



- 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
- పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు.

'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

## హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

కారును పోలిన గుర్తులు కాంగ్రెస్ వ్యూహమే: హరీశ్ రావు

హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ )కన్నుమూశారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు.

ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, మిగతా 2లో

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు



- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్


ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

# రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే! '



వైట్‌హౌజ్ మాజీ వ్యూహకర్త స్టీవ్ బానన్ తాజాగా ట్రంప్ మూడో దఫా పోటీపై ఆసక్తికర వ్యాఖ్య చేశారు. జపాన్ పర్యటనకు బయల్దేరే ముందు విమానం వద్ద మీడియా ఆయన్ని ఆ వ్యాఖ్యలపై ప్రశ్నించింది. దానికి ట్రంప్ స్పందిస్తూ.. "మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి" అంటూ బదులిచ్చారు. అయితే.. ఆ వెంటనే "ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు" అని అన్నారు. ట్రంప్ తన తరువాత రిపబ్లికన్ పార్టీని నడిపే నాయకులుగా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్లను ప్రస్తావించారు. మా వద్ద గొప్ప నాయకులు ఉన్నారు అంటూ రుబియో వైపు చూపిస్తూ.. 'వాళ్లలో ఒకరు ఇక్కడే ఉన్నారు' అని చమత్కరించారు. అలాగే.. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను ప్రశంసిస్తూ.. అవును, జేడీ అద్భుతంగా ఉన్నాడు. ఉపాధ్యక్షుడు గొప్పవాడు. వీళ్లిద్దరిని ఎదుర్కొనే వారు ఉండరేమో అని ట్రంప్ అన్నారు.అమెరికాకు అధ్యక్ష ఎన్నికలు 2028 సంవత్సరంలో జరగనున్నాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం.. ఒక వ్యక్తి అధ్యక్ష పదవికి రెండుసార్లు మాత్రమే ఎన్నిక కావచ్చు. మూడోసారి పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధం. అయితే స్టీవ్ బానన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ట్రంప్ 2028లో మూడోసారి అధ్యక్షుడిగా అవుతారు. దీనికి ఒక ప్రణాళిక ఉంది. కఠినమైన అడ్డంకి ఉన్నా.. దాన్ని అధిగమించే మార్గాలు ఉన్నాయి. 2016, 2024లో ట్రంప్ సాధించారు. వచ్చేసారి కూడా సాధించగలరు అని అన్నారు. గతంలో ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ అమెరికాకు నాలుగు పర్యాయాలు అధ్యక్షుడిగా పని చేశారు. అయితే.. 1951లో రాజ్యాంగానికి 22వ సవరణ ద్వారా రాటిఫై చేశారు.

# ప్లుటోనియం ఒప్పందం రద్దు



ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. 2000 సంవత్సరంలో అమెరికా, రష్యా మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

## 'కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది'

దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు. కర్నూలు బస్సు ప్రమాదంపై ఆమె మీడియాతో మాట్లాడారు.కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.కానీ చంద్రబాబు అలా కాదు యాభై ఇళ్లకు ఒక మద్యం బెల్టు షాపును పెట్టారు. ఎవరిది సంక్షేమ పాలనో, ఎవరిది సంక్షోభ పాలనలో జనానికి తెలిసిందిచంద్రబాబు పాలనలో పరిశ్రమలు వస్తాయనీ, ఉద్యోగాలు వస్తాయని భావించారు. తీరా చూస్తే మద్యం తయారీ పరిశ్రమలు వచ్చాయి. వైఎస్ జగన్ హయాంలో తెచ్చిన సంస్కరణలను క్లోజ్ చేసి, ఊరూరా మద్యం షాపులు పెట్టారు. ఏ ఊర్లోకి వెళ్లినా బెల్టుషాపుల్లో కల్తీ మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది.మద్యం దందా ఏపీలో వ్యవస్థీకృతం అయింది. నేరగాళ్లకు ప్రభుత్వమే మంచి అవకాశం కల్పిస్తోంది. కర్నూలు బస్సు దగ్ధం వెనుక విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలే కారణం. బస్సు ప్రమాదం వెనుక కారణాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. మద్యం వలనే ప్రమాదం జరిగిందన్నది వాస్తవం కాదా?. హైవే పక్కన మద్యం దుకాణాలు ఉన్న సంగతి తెలీదా?.లక్ష్మీపురంలోని మద్యం బెల్టు షాపు సీసీ ఫుటేజీని ఎందుకు బయట పెట్టటం లేదు?.ఆ ఊర్లో ఏకంగా మూడు బెల్టు షాపులు ఉన్నమాట వాస్తవం కాదా?.క్యూ ఆర్ కోడ్ ఉందని చెప్పిన ప్రభుత్వం బైకర్ కొనుగోలు చేసిన మద్యానికి స్కాన్ చేశారా?. ఏపీలో లక్షన్నర మద్యం బెల్టుషాపులు ఉన్నాయి.ఈ బస్సు ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.తప్పు చేసినా తప్పించుకోవటం చంద్రబాబుకు అలవాటే. రాష్ట్రంలో మహిళలు-చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలకు కూడా మద్యమే కారణం.చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ మద్యం విచ్చలవిడి తనంపై ఎందుకు మాట్లాడరు? అరోగ్యశ్రీ నిలిపివేత, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ, కల్తీ ఆహారంతో ఆస్పత్రి పాలవుతున్న విద్యార్థుల గురించి ఈ ప్రభుత్వం ఎందుకు మాట్లాడదు?. మద్యం వద్దు, మెడికల్ కాలేజీలే ముద్దు అని జనం అంటున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.

# డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు

న్యూఢిల్లీ: వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చి వేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల ప్రజలు ఇలాంటి వాటి బారినపడితే పోలీసులను తమకు సాయపడే ఏకైక మార్గంగా భావిస్తారన్నారు. రాష్ట్రపతి భవన్‌తో తనను కలుసుకున్న ఐపీఎస్ ప్రొబేషనరీ అధికారుల బృందంతో రాష్ట్రపతి మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వృద్ధి నిలకడగా కొనసాగించడానికి, వేగవంతం చేయడానికి మరింత పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేట్ పెట్టుబడులు అవసరమని రాష్ట్రపతి అన్నారు. ఏ రాష్ట్రంలోగానీ, ప్రాంతంలోకి గానీ పెట్టుబడులను ఆకర్షించేందుకు అత్యవసరమైంది మెరుగైన శాంతి భద్రతలేనని తెలిపారు. ఈ విషయంలో ప్రభావవంతమైన పోలీసింగ్ వ్యవస్థ అవసరం ఎంతో ఉంటుందని ముర్ము చెప్పారు. వికసిత్ భారత్ కల సాకారానికి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే ఐపీఎస్ ప్రొబేషనరీలు కీలకంగా మారనున్నారని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికత కారణంగా పోలీసింగ్ వ్యవస్థ రూపురేఖలే మారిపోయాన్న రాష్ట్రపతి ముర్ము..పదేళ్ల క్రితం డిజిటల్ అరెస్ట్ అనే మాటను అర్థం చేసుకోవడం అసాధ్యంగా ఉండేదని, ఇప్పుడిది పౌరులపాలిట భయంకరమైన బెడదగా మారిందని చెప్పారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు భద్రతాధికారులు కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతను అలవర్చుకోవాల్సి ఉందన్నారు. అదే సమయంలో పోలీసులంటే భయపెట్టే వ్యవస్థగా కాకుండా సేవాభావం, సున్నితత్వం, సానుభూతితో పనిచేయాలని, ముఖ్యంగా సమాజంలోని అణగారిన వర్గాల భయాందోళనలను దూరం చేసి, అండగా నిలవాలని వారిని కోరారు. ప్రస్తుతం ఐపీఎస్ బ్యాచ్‌లోని 174 మంది ప్రొబేషనరీల్లో మహిళా అధికారులు అత్యధికంగా 62 మంది ఉండటంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు

# పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆయన సచివాలయంలో 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మంచిర్యాల, కామారెడ్డి, నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ ద్వారా 318 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లకు ప్రారంభించామని అన్నారు.కాగా, నిన్న 72 జిన్నింగ్ మిల్లులలో 784 మంది రైతులకు చెందిన 1,623 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేశామని తెలిపారు. పత్తి క్వింటాలు మద్దతు ధర రూ.8,110 చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. 'కపాస్ కిసాన్' యాప్‌లో పత్తి రైతులు నమోదు చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలన్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలంటే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779కు సంప్రదించాలని అన్నారు. అదేవిధంగా నేటి నుంచి సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, ప్రైస్ సపోర్ట్ స్కీమ్‌లో మొక్కజొన్న, జొన్నలు చేర్చాలని సోయాపై ఉన్న పరిమితులు ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

# కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు

డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు."అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు.ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

# గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, తిరుపతిని కలుపుతూ చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకు నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పనులపైనా ఆయన దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే మార్గాలపై దృష్టి సారించామని, ఇకపై తూర్పు-పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులకూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

అమరావతి, గన్నవరంలో కొత్త టెర్మినళ్లు.. ఐకానిక్ స్టేషన్ల నిర్మాణం

రాజధాని ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్లు అధికారులు వివరించారు. మరోవైపు, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు. తిరుపతిలో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మించాలని, విశాఖలో జ్ఞానాపురం వైపు స్టేషన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద ఆధునీకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పుష్కరాల కోసం వివిధ ప్రాంతాల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని వారు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారురాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం రూ.33,630 కోట్ల విలువైన రైల్వే పనులు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఈ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సమీక్షలో పలు ముఖ్యమైన రైల్వే లైన్ల పనుల పురోగతిపై అధికారులు నివేదిక సమర్పించారు. ముఖ్యంగా నడికుడి-శ్రీకాళహస్తి, గుంటూరు-గుంతకల్ డబ్లింగ్, గుణదల-ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్-తుముకూరు మధ్య కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు ఎంతవరకు వచ్చాయో చర్చకు వచ్చింది. వీటితో పాటు, రాష్ట్రంలో కొత్తగా చేపట్టాల్సిన రైల్వే లైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ), అండర్ బ్రిడ్జి (ఆర్ యూబీ)ల నిర్మాణానికి సంబంధించి రైల్వే శాఖకు పంపిన ప్రతిపాదనలపైనా సమీక్షించారు.ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వేలకు చెందిన పలువురు కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖ సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్?లో మంత్రి ఉత్తమ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ మాణిక్‌రాజ్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ పంపిన లేఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన రేవంత్ రెడ్డి వాటిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టువారీగా విశ్లేషణలు చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. ప్రాజెక్టులవారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని సీఎం నిర్ణయించారు.ఈ సమీక్షలో తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సీఎం చర్చించారు. తమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు, తాగు నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తెచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై ఈరోజు జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు. ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.వయోభారం సమస్యలతో ఇవాళ తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. అయితే, సత్యనారాయణ స్వగ్రామం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి. ఈ సందర్భంగా హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు. మరోవైపు సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హరీష్‌రావు ఇంటికి ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.ఈ క్రమంలో కారును పోలిన గుర్తులను ఎన్నికల కమిషన్ స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడం బీఆర్ఎస్ పార్టీని షాక్?కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి దింపుడు కళ్ళం ఆశతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థులను పెట్టారని ఆ అభ్యర్థులకు కారును పోలిన రోడ్ రోలర్, చపాతీ రోలర్, సబ్బు పెట్టే గుర్తులు ఉన్నాయన్నారు. వృద్ధులను తికమకపెట్టి బీఆర్ఎస్ ఓట్లను చీల్చేందుకే కాంగ్రెస్ పార్టీ ఉపాయంతో స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దింపిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ స్వతంత్ర అభ్యర్థులకు కారును పోలిన రోడ్ రోలర్, చపాతీ రోలర్, సబ్బు పెట్టే గుర్తులు వచ్చాయని అందువల్ల జూబ్లీహిల్స్ లో వృద్ధులు జాగ్రత్తగా చూసుకుని మూడో నంబర్?లో ఉన్న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. బ్యాలెట్?పై పై నుండి మూడో నెంబర్ బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఉంటే కింది నుండి మూడో సింబల్ రోడ్ రోలర్ గుర్తు ఉందన్నారు. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వం రాదు కానీ తాను ప్రజలకు మోసం చేశానని రేవంత్ రెడ్డికి అర్థం కావాలన్నారు. ఇవాళ తెలంగాణ భవన్?లో రజక సంఘం కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు.రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలన చూసిన తర్వాత బూతులు తప్ప ఏం లేవని ప్రజలు భావిస్తున్నారని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారంటే ప్రజలు చెవులు మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇన్ని తిట్లు తిన్న ముఖ్యమంత్రిని నేనెప్పుడూ చూడలేదన్నారు. అడ్డమైన మాటలు మాట్లాడి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డిని ఇప్పుడు ప్రజలు అదే భాషలో తిడుతున్నారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల గ్యారెంటీ కార్డు ఇచ్చి బాండ్ పేపర్ మీద రాసి 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు.

# ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!

ఒక స్పష్టమైన తేడా ఉంది. చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆయన అలవాటు అది. ఆయన ఏ ఆరోపణ అయినా ఆధారాలతో నిమిత్తం లేకుండా చేయగలరు. కాని జగన్ అందుకు పూర్తి భిన్నంగానే ఉంటారు. రోజూ మీడియాలో కనిపించాలన్న తాపత్రయం వైఎస్ జగన్‌కు ఉండదు. పక్షానికో, నెలకో మీడియాతో మాట్లాడినా లేదంటే ఏదైనా కార్యక్రమంలో పాల్గొన్నా.. ఆ సందర్భంగా ఏమి చెప్పదలిచినా అత్యధిక శాతం ఆధారాలతో సహా తన వాదన వినిపిస్తారు. జగన్ చెప్పే విషయాలను ఖండించలేక తెలుగుదేశం పార్టీ నేతలు ఏవేవో ఇతర పిచ్చి విమర్శలు చేస్తుంటారు. మొత్తం అంశాన్ని డైవర్ట్ చేయాలని తాపత్రయపడుతుంటారు. ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!. కొద్ది రోజుల క్రితం జగన్ మీడియా సమావేశంపెట్టి కొన్ని అంశాలపై సమగ్రంగా మాట్లాడారు. ఆ సందర్భంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయతలపెట్టిన గూగుల్ డాటా సెంటర్.. దాని మూలం ఎక్కడ నుంచి వచ్చింది?.. తన హయాంలో వచ్చిన ఆదాని డేటా సెంటర్ కు దీనికి ఉన్న లింక్ ఏమిటి?.. విశాఖకు తన హయాంలో జరిగిన మంచి ఏమిటి?.. తదితర విషయాలపై సాక్ష్యాధారాలు చూపిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గూగుల్ డాటా సెంటర్ ను స్వాగతించిన తీరు ఆసక్తికరంగా ఉంది. దాని వల్ల ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి పేరు వస్తుందా? రాదా? అనేదానితో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రయోజనాలే ప్రాతిపదికగా ఆయన స్వాగతించడం విశేషం. అదే సమయంలో.. తాను తీసుకు వచ్చిన అదాని డాటా సెంటర్‌కు కొనసాగింపే ఈ గూగుల్ డాటా సెంటర్ అని సశాస్త్రీయంగా రుజువు చేశారాయన. అక్టోబర్ మొదటివారంలో గూగుల్ సంస్థ ఎపి ప్రభుత్వ ఐటి కార్యదర్శికి ఒక లేఖ రాస్తూ అదానీ సంస్థలకు భూములు కేటాయించాలని కోరిన విషయాన్ని జగన్ బహిర్గతం చేశారు. అంతవరకు ఇదేదో గూగుల్ సంస్థ నేరుగా వచ్చి పెట్టుబడులు పెడుతున్నదని భ్రమించినవారికి నిజం ఏమిటో తెలిసినట్లైంది. అదానీ డాటా సెంటర్‌కు తన హయాంలో జీవో ఇచ్చి శంకుస్థాపన చేసిన వైనం, అలాగే సీ సబ్ కేబుల్ ను సింగపూర్ నుంచి తీసుకు రావడానికి ఆ దేశప్రభుత్వంతో తన హయాంలో జరిగిన సంప్రదింపుల లేఖలుమొదలైన వాటన్నింటిని ప్రజలకు చూపించారు. ఇప్పుడు రూ. 87 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నది ఆ అదానీ గ్రూపేనని.. మొత్తం నిర్మాణం పూర్తి అయిన తర్వాత గూగుల్ దానిని లీజుకు తీసుకుంటుందని ఆయన తెలిపారు. చంద్రబాబు మాత్రం అదానీ పట్ల కనీస కృతజ్ఞత చూపలేదని, అదానీ పేరు చెబితే తనకు(జగన్‌కు) ఎక్కడ పేరు వస్తుందోననే అలా చేశారని వివరించారు. నిజంగానే అంత పెద్ద కార్యక్రమం జరుగుతుంటే అదానీకి ప్రాధాన్యత ఇవ్వకుండా చంద్రబాబు జాగ్రత్తపడడం అందరి దృష్టిని ఆకర్షించింది. టీడీపీ నేతలు ఈ గూగుల్ డేటా సెంటర్ ను చంద్రబాబు, లోకేష్ లు సాధించారన్న ప్రచారం చేస్తున్న తరుణంలో దానిని జగన్ పటాపంచలు చేసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఏమి చేశారన్నదానితో సంబంధం లేకుండా గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్.. విశాఖ డేటా సెంటర్ విషయంలో ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు తప్ప ఎక్కడా చంద్రబాబు, లోకేష్‌ల పేర్లు ప్రస్తావించకపోవడం గమనించాల్సిన అంశం. ఇది ఆ ఇద్దరికీ నిరాశ కలిగించి ఉండొచ్చు. ఒక వేళ సుందర్ పిచాయ్ వీరికి నేరుగా లేఖ రాసి ఉంటే గనుక.. ఎల్లో మీడియా భూమ్యాకాశాలు జగన్ చాలా స్పష్టంగా డాటా సెంటర్ వల్ల ఉద్యోగాలు రావని, తదితర సంస్థలు ఏర్పాటు చేసి 25 వేల మందికి ఉపాధి కల్పించాలన్న షరతు పెట్టామని చెప్పారు.

# బ్రాండిక్స్ సంస్థను ఆదుకునే చర్యలు తీసుకుంటాం

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టింది.తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తోంది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తుఫాను తీవ్రతపై సమీక్షిస్తున్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం ద్వారా రాష్ట్రంలోని జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాకుండా పరిస్థితులను అంచనా వేస్తూ సహాయ, పునరావాస చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాల్లోని ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వివరాలను తెలుసుకుంటున్నామని వెల్లడించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.లరాష్ట్రానికి తలమానికంగా ఉన్న ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ బ్రాండిక్స్ ఇండియా సంస్థ ట్రంప్ టారిఫ్ ల కారణంగా నష్టపోతోందని ఆ సంస్థ ఇండియా డైరెక్టర్ పి.సి.దొరస్వామి అన్నారు.టారిఫ్ లు సంస్థ ఆదాయాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ట్రంప్ టారిఫ్ ల కారణంగా దేశవ్యాప్తంగా దుస్తుల తయారీ రంగం ఇబ్బందులను ఎదుర్కొంటోందని దొరస్వామి మంత్రి నారా లోకేష్ కు తెలిపారు. తమ పరిశ్రమను ఆదుకునేందుకు ప్రభుత్వ సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ సంస్థను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరిస్థితిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో చర్చించి పరిశ్రమను కాపాడే ప్రయత్నం చేస్తామన్నారు. అందులో భాగంగా తక్షణ ఉపశమన చర్యలు చేపట్టేందుకు హామీనిచ్చారు.మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.మొంథా తుపాన్‌పై హెూంమంత్రి అనితతో కలిసి మీడియాతో మాట్లాడారు. మంత్రులు, అధికారులు అంతా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా నిత్యం పరిస్థితిని తెలుసుకుంటున్నారని అన్నారు. వర్ష ప్రభావంతో ఆకస్మికంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు లోకేష్ సూచించారు. అవసరం అయితే ఆర్మీని రంగంలోకి దించుదామని చెప్పారు. గతంలో వచ్చిన తుపాన్ల కారణంగా జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం మొంథా తుపాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంగా వస్తోందని.. ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా చేరుకుని తీరాన్ని దాటే అవకాశముందని అధికారులు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారని తెలిపారు. ప్రస్తుతం కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ తుపాన్ దాదాపు 40 లక్షల మందిపై ప్రభావం చూపుతోందని అన్నారు.

# రైతులు నష్టపోతే ఆదుకుంటాం

విజయవంతంగా అధిగమించామని గుర్తు చేశారు. రైతులు అనవసర ఆందోళనలకు గురై బాధపడొద్దని విన్నవించారు. పంట నష్టం వాటిల్లితే అందుకు తగిన పరిహారం ప్రభుత్వం ఇస్తుందన్నారు. అంతేకాకుండా రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మన చేతిల్లో లేదని... కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యతని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. నాడు మీడియాతో మాట్లాడుతూ.. తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... పోలీసు, రెవెన్యూ శాఖలతో అనుసంధానమై పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. సాయంత్రం ఐదు గంటల తర్వాత రోడ్లన్నీ బ్లాక్ చేస్తామని ప్రకటించారు. భవనాలు కలిగిన వారు పేద కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మంత్రి తెలిపారు.ఎక్కడైనా చెట్లు కూలినా, రహదారులు మూసుకుపోయినా ఎన్డీఆర్ఎఫ్ దళాలు తక్షణమే చర్యలు తీసుకుంటాయని అన్నారు. నర్సాపురం, రాజోలులో తుపాను తీరం తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో సాయంత్రం 5 గంటల తర్వాత ప్రజలంతా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. తుపాను సమయంలో ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. ఆహారం, పాలు, తాగునీరు అన్ని పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. రైతాంగం, ఆక్వా రంగం ఆందోళన చెందవద్దని... పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 'ఇది ఒక విపత్తు.. కానీ మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉద్దండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు.

## వాకా వారి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీచక్ర:** మార్కాపురంపొదిలి పట్టణంలోని బ్యాంక్కాలనీనందువాకాసుబ్బారెడ్డి,సుశీల నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని సుబ్బారెడ్డి,సుశీల గార్లకు శుభాకాంక్షలు తెలియజెసిన గిద్దలూరుమాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భగవాన్ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన బ్రహ్మోత్సవం వేడుకలు





**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం ఎన్ఎస్ నగర్ లో వెలసిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత వర్ష జన్మదిన బ్రహ్మోత్సవం వేడుకలు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అనేక ఆధ్యాత్మిక సామాజిక సాంస్కృతిక సేవ కార్యక్రమంలో నిర్వహిస్తున్నాము అందులో భాగంగా శ్రీ సత్య సాయి సేవ మందిరంలో జ్ఞాన సదన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు అనంతరం.ఈరోజు 31...10...25. రోజున సీతారామ కళ్యాణ మహోత్సవము మరియు రుద్రాభిషేకమునిర్వహించడమైనది అలాగే స్వామివారికి పూజ అనంతరం మంగళ హారతులు భక్తులచే భజన కార్యక్రమాలు అనంతరం స్వామివారికి మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు ఫస్ట్ బోర్డు కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామివారి జన్మదినం పురస్కరించుకొని సేవ మరియు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని సాయిబాబా దేవస్థానం సేవా ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు

## తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ పివి కృష్ణారావు సారథంలో




**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్రం:** మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం మార్కాపురం మండలం నేకరంపల్లి జమ్మనపల్లి వేములకోట పొలాలలో సందర్శించి ఈ సందర్భంగా బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ముంతా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని మీ సమస్యను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మొత్తంలో సహాయం అందినట్టు ప్రయత్నం చేస్తామని నష్టపోయిన రైతుల వివరాలను స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడం జరిగినది ప్రతి ఒక్క రైతుకు సహాయం అందే విధంగా అధికారులు పనిచేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ శాతరాజు పల్లి ప్రవీణ్ మండల బిజెపి అధ్యక్షులు శేషి రెడ్డి మండల బీజేవైఎం అధ్యక్షులు రాఘవేంద్ర పట్టణ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ముస్లిం మైనార్టీ మార్చ పట్టణ అధ్యక్షులు ఖాన్ సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు

## దేశ సమైక్యతకు,సమగ్రతకు తోడ్పడిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

దేవలూటి..శంకర్.

రజక విద్యా సేవ సంక్షేమ సంఘం ఏపీ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు



**మార్కాపురం,అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురంసర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్బంగా రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ శుక్రవారంనప్రకటనలోఘనమైననివాళులర్పించారు..ఈ సందర్బంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో మొదటిగా నాకు ఇష్టమైన నాయకుడు సర్దార్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు.. ఆచంచలమైన సంకల్పంతో దేశాన్ని ఏకఖండంగాతీర్చిదిద్ది,దేశసమైక్యత మరియు సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అనికొనియాడారు..స్వతంత్ర దేశంలోభారతతొలిఉపప్రధాని,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు..స్వతంత్రానంతరం దేశంలో ని అనేక సంస్థానాలను భారత్ లో కలపడానికి ఎంతగానో కృషిచేసిన మహానుభావుడన్నారు.. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రపంచంలో అత్యంత ఎత్తైన విగ్రహం ఐక్యత విగ్రహం సర్దార్ పటేల్దనిపేర్కొన్నారు..సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అన్నారు.

## మొంథా తుఫాను బాధితుడికి

నిత్యవసర సరుకులు అందజేసిన తాసిల్దార్

తర్లు పాడు తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్



**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం , తర్లుపాడు మండల తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ మానవతా దృక్పథంతో చేయూతనిచ్చి ఆదుకున్నారు. తర్లుపాడు మండల కేంద్రంలోని పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితుడికి ఆయన స్వయంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.మానవత్వంతో స్పందించిన తహసీల్దార్ పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న గుంటు యేసు అనే బాధితుడి పరిస్థితి తెలుసుకున్న తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఆయన స్వయంగా పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితుడిని పరామర్శించి, అతనికి కావాల్సిన సరుకులు 25 కేజీల బియ్యం (రైస్) నిత్యావసర సరుకులు (పప్పులు, నూనె, ఉప్పు వంటివి)కూరగాయలు తహసీల్దార్ కె కె కిషోర్ కుమార్ అందజేశారు తహసీల్దార్ అందించిన ఈ చేయూత, తుఫాను కారణంగా నష్టపోయిన బాధితుడికి తక్షణ ఉపశమనాన్ని కలిగించింది. విపత్కర పరిస్థితుల్లో అధికారి చూపిన ఈ ఔదార్యం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు పలువురు అభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో లో రెవిన్యూ సిబ్బంది ఆర్ ఐ శ్రీ చరణ్, వి ఆర్ ఏ లు సిహెచ్ చెన్నయ్య, బి సుబ్బయ్య పాల్గొన్నారు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం



**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నేషనల్ యూనిటీ డేలి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నేషనల్ యూనిటీ డే ను హెడ్మాస్టర్ . షేక్ మౌలాలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైంది. భారత ప్రభుత్వం తొలి ఉప ప్రధానిగా,హోం శాఖ మంత్రి గా దేశ సమైక్యత , సమగ్రత కోసం ఉక్కుమనిషిలి గా సర్దార్ వల్లభాయి పటేల్ చేసిన కృషిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి విద్యార్థి బాల్యం నుంచే దేశభక్తిని కలిగి ఉండాలని సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటాల తో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా %ఎవీ% షేక్ మౌలాలి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు కార్డులు అందచేశారు.తమ పిల్లల %×ణ% కార్డులు చూసి తల్లిదండ్రులు ఆనందాన్ని. సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలులలివేలుకుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో కోటి సోమవారం పురస్కరించుకొని దీపోత్సవం



**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుండి ఆలయంలో అర్చకులు రెంటచింతల వరుణ్ తేజ్ శర్మ , స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మవారికి అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం అర్చకులు రెంట చింతల వరుణ్ తేజ్ శర్మ స్వామి వారికి అలంకరణ చేశారు. స్వామి వారు జలాధివాసంలో దీపపు కాంతుల నడుమ విశేష అలంకరణలో మార్కండేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగిస్తూ పరమేశ్వరుని పూజిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ యోధులు చెన్నకేశవరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఉపసభాపతి రఘు రామకృష్ణరాజు ను కలిసిన బీజేపీ మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

ఇరువురి భేటీ లో ప్రజాసమస్యలు, అభివృద్ధి అంశాలపై జరిగిన చర్చ.



**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజును శుక్రవారం ఏపి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిమర్యాదపూర్వకంగాకలిశారు.ఈభేటీహైదరాబాద్లోని రఘురామకృష్ణ రాజు నివాసంలోజరిగింది.ఈసందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, ఉపసభాపతిని శాలువాతో సత్కరించారు. భేటీ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై చర్చ జరిగింది. ముఖ్యంగా మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లాను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలనే అంశాన్ని డాక్టర్ ఏలూరి రఘురామకృష్ణ రాజు దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ ప్రకాశం జిల్లా వెనుకబాటుతనం, అభివృద్ధి లోపం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే, వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఈ ప్రాజెక్టు కింద భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మొందా తుపాను ప్రభావంతో మార్కాపురం డివిజన్ లో పత్తి, మిరప పంటలు నీట మునిగిన విషయం కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా, జిల్లాలో తీవ్రంగా ఎదురవుతున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు.దొనకొండనుపారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని,అందుకు అనువుగా వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఈ అంశాలన్నింటినీ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని ఉపసభాపతిని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభ్యర్థించారు.ఇరువురి భేటీ అనంతరం ఏపి రాష్ట్ర బిజెపి మీడియాప్రతినిధిగానియమితులైన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిని డిప్యూటీస్పీకర్రఘురామకృష్ణరాజుఅభినందించారు.

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం లో పాల్గొన్న సీఐ సుబ్బారావు

దేశ.ఐక్యతసమగ్రతను.పెంపొందించడమే ప్రధాన లక్ష్యం



**మార్కాపురం, అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్నందుభారతదేశంలోని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు . అనంతరం సర్కిల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువకులు, పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారి గుండా ఎస్ వి కె పి కళాశాల లోని ప్లే గ్రౌండ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. ఏక్తా దివాస్ అనగా దేశ ఐక్యత, సమగ్రతను ప్రోత్సహించడం అని అన్నారు. భారత దేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలకు నివాళి అర్పించడం దీని యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు.. ఈ పరుగు ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడమే కాకుండా శారీరక మానసిక ఒత్తిడిని జయించి మంచిఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరులందరూ కలిసి పాల్గొనేందుకు, సమగ్రత ఐక్యతను ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని పెంపొందించేందుకు సంఘీభావం చూపేందుకు దోహదపడుతుందని, విశ్లేషించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదు బాబు, గ్రామీణ ఎస్సై పి. అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక నైపుణ్య అభివృద్ధి శిక్షణకు సి.ఎస్. సి ఇండియాతో అవగాహన ఒప్పందం.




**రామచంద్రపురం, అక్టోబర్ 31( శ్రీచక్ర):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురంలో విద్వాన్ ఆయోగ్ గుర్తింపు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ ఇండియా మధ్య పరస్పర పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవగాహన ఒప్పందం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ పేర్కొన్నారు . ఈమేరకు శుక్రవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విషయాన్ని తెలియజేశారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ సలహాదారు వై. రామ్మోహనరావు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అవగాహన పత్రాలను ఈసందర్భంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ వై. రామ్మోహనరావు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాల పైన ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్. త్రీడి ప్రింటింగ్, డేటా ఇంజనీరింగ్ రోబోటిక్స్, ఆఫీస్ ఆటోమేషన్ వర్చువల్ రియాల్టీ ,అడ్మిటెడ్ రియాల్టీ తదితర అంశాలపై అవగాహనలో భాగంగా శిక్షణ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని "విద్వానీ ఫౌండేషన్" ద్వారా 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను ,పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ,భావి భారత పౌరులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై .పద్మజ గారు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్ , ఎకనామిక్స్ అధ్యాపకులు బి. రవికుమార్ అలాగే సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. రమణ విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి.

మంత్రి సుభాష్ తండ్రి సత్యం కూటమి పార్టీ శ్రేణులకు పిలుపు.





**రామచంద్రపురం, అక్టోబర్ 31( శ్రీచక్ర):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో సిద్ధం కావాలని కూటమి నేత మంత్రి సుభాష్ తండ్రి సత్యం ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రామచంద్రపురం నియోజవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు పార్టీ శ్రేణులంతా సహాయక చర్యలో పాల్గొని సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇదే ఐక్యత,నూతన ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కష్టపడి పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను త్రిప్పి కొట్టాలని సూచించారు. కార్య సాధకుడు, అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొంథా తుఫాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకున్నామని అన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమం గ్రామస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీను బాబు, చావ్వాకుల నారాయణ మూర్తి, మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, డీసీలు కృష్ణ చైతన్య, విజయ గోపాలరాజు, నిడదవోలు సుబ్రహ్మణ్యం, పేపకాయల బాబ్జి, పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో మెన్ అండ్ ఉమెన్ బాస్కెట్బాల్ సెలక్షన్.

మంత్రి సుభాష్ తండ్రి సత్యం చేతులమీదుగా ప్రారంభం.





**రామచంద్రపురం, అక్టోబర్ 31( శ్రీచక్ర):** రామచంద్రపురం బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకృతివెంటి పెర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ సెలక్షన్స్ అండ్ ఛాంపియన్షిప్ పోటీలును రాష్ట్ర మంత్రి సుభాష్ తండ్రి సత్యం ప్రారంభించారు.ఈమేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రామచంద్రపురం అసోసియేషన్ , ఏపీ బాస్కెట్బాల్ జాయింట్ సెక్రెటరీ గన్నమని చక్రవర్తి క్రీడాకారులు ఎదుర్కొనే పలు సమస్యలును సత్యం దృష్టికి తీసుకొచ్చారు.ప్రధానంగా సాయంత్రం వేళలో చీకటి కారణంగా ఇక్కడ పలు ఇబందులు ఎదుర్కొంటున్నారని అందుకు విద్యుత్ లైట్లు కావాలని ఆయనని కోరారు.వెంటనే స్పందించిన సత్యం మైధానంలో లైటింగ్ సమస్య పరిష్కారానికి సత్యం 2 లక్షలు రూపాయలు విరాళంగా ఇస్తానని పనులు ప్రారంభించాలన్నారు.క్రీడాకారులును ప్రోత్సహించే గన్నమని చక్రవర్తి సేవలను ఆయన ఈసంధర్భంగా కొనియాడారు, శుక్రవారం చక్రవర్తి పుట్టినరోజు సందర్బంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి ఆయన తండ్రి సత్యానికి క్రీడాలపై ఉన్న ఆసక్తితో అడగడమే తరువాయి అన్ని రీతిలో రెండు లక్షలు వెంటనే ఇస్తానని ప్రకటించడంతో అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ,ఆనందంతో క్రీడా స్థలం చప్పట్లుతో మారుమ్రోగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన ఇంచార్జీ పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలమైన రోడ్లు వెంటనే నిర్మాణం చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్




**పరవాడ, అక్టోబర్ 31(శ్రీ చక్ర):** పరవాడ మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్లో శిథిలమైన రోడ్లను వెంటనే నిర్మాణం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లంకెలపాలెం నుండి పరవాడ, ఉక్కు నగరం నుండి పరవాడ, పరవాడ అచ్యుతాపురం రోడ్లు శిథిలమై భారీ గోతుల్లో ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు పడి ప్రమాదాలు కి గురవుతున్నారని అన్నారు. వెంటనే రోడ్ల నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హిందూజా బొగ్గు లారీలు అధికలోడలతో ఈ మార్గం నుండి ప్రయాణించడం వలన రోడ్లు శిథిలైవస్తకి గురవుతున్నాయని వెంటనే ఆర్టీవో పోలీస్ అధికారులు ఈ బొగ్గు లారీలపై కేసులు నమోదు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి రోడ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు పరవాడలో అట్టహాసంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తూతూ మంత్రంగా గుంతలు పూరచడం కాకుండా రోడ్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని గని శెట్టి హెచ్చరించారు. హిందూజా బొగ్గు లారీలను ఈ మార్గం గుండా రాకుండా అధికారులు నిలుపుదల చేయాలని అధిక లోడ్లు వేస్తున్న బొగ్గు లారీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేయకపోతే ప్రజాసంఘాలుగా మేమే అడ్డుకుంటామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి అప్పారావు, గండి శ్రీనివాసరావు, బి అప్పలనాయుడు, సిహెచ్ వెంకనాయుడు, రెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తుఫాను బాధితులను అన్ని విధాలా ఆదుకుంటుంది.



తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ.





## ఆర్డిఓ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం.

**రామచంద్రపురం, అక్టోబర్ 31( శ్రీచక్ర):** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యంలు పేర్కొన్నారు. మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. రామచంద్రపురం మండలం నరసరావుపేట, కె. గంగవరం మండలం దంగేరు, కోటిపల్లి గ్రామాల్లో తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. ఈసందర్భంగా సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు బాధితులు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకి ఆదేశించారన్నారు. నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం తాసిల్దార్ మృత్యుంజయరావు, గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, ఎమ్మెస్ ఓ సోనీ ప్రియదర్శిని, రామచంద్రపురం రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, కవల నానాజీ, కర్రి చిట్టిబాబు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, ఆయా గ్రామాల సర్పంచులు, రేవు శ్రీను పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన హోం మంత్రి అనిత

## తుఫాను బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర వస్తువులు పంపిణీ





**ఎస్.రాయవరం అక్టోబరు 31(శ్రీ చక్ర ):** జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. వరద భాదితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గం యస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి, ప్రజల యోగక్షేమాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. బంగారమ్మపాలెం గ్రామంలో బొంది మసేనమ్మ, వడిపిల రాజమ్మ పూరిళ్ళు మరియు ఐదు సంవత్సరాల క్రితం సముద్ర ప్రమాదంలో భర్త మృతిచెందిన మైలిపల్లి సత్తియ్యమ్మ పరిస్థితి చూసి చలించిపోయిన మంత్రి అనిత సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేసారు. బొంది మసేనమ్మ, వడిపిల రాజమ్మ, మైలిపల్లి సత్తియ్యమ్మలకు తక్షణమే పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్.ఎ.ఒ.బి. ప్రహారి గోడ వలన ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలుపగా తక్షణమే ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించాలని అధికారులను హోం మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధంచేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగినట్లు తెలిపారు. 15 రోజుల్లో బంగారమ్మపాలెం గ్రామంలో రోడ్డు వేయడం జరుగుతుందని, మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులతో పాటు ఇతర కులాల వారికి కూడా తుఫాను ప్రభుత్వ సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామంలో సోలార్ ఫ్యానల్ ద్వారా చేపలు ఎండబెట్టుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, డ్వాక్రా మహిళలతో పైలట్ ప్రాజెక్ట్ గా సోలార్ ఫ్యానల్ ద్వారా చేపల ఎండబెట్టే ప్రక్రియకు శ్రీకారం చుడతామని తెలిపారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్ళకు తక్షణమే పక్కా గృహాలు మంజూరుకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరుగుతుందన్నారు. బంగారమ్మపాలెం గ్రామంలో ఉన్న చిన్న,చిన్న సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

# మొంథా తుఫాన్ వలన నష్టపోయిన అనుకు గ్రామాన్ని ఆదుకోవాలి - సిపిఎం





**కోటవురట్ల, అక్టోబర్ 31(శ్రీ చక్ర ):** కోటవురట్ల మండలం అణుకు గ్రామాన్ని సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ మాంతా తుఫాన్ కారణంగా 15,20 ఏళ్ళున్న జీడి మామిడి చెట్లు నేలకు ఒరిగాయని, వెంటనే సంబంధిత అధికారులు అణుకు గ్రామాన్ని సందర్శించి వ్యవసాయ నష్టాన్ని అంచనా వేసి చెట్టుకు పదిహేను వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుఫాను వచ్చి నాలుగు రోజుల గడుస్తున్న నేటికీ కూడా అనుకు గిరిజన గ్రామానికి నిత్యవసర వస్తువులుకానీ , రేషన్ సరుకులు కానీ సరఫరా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సివిల్ సప్లై డిపార్ట్మెంటు స్పందించి వాళ్లకు నిత్యవసర వస్తువులు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. వాళు రేషన్ సరుకులు తీసుకోవాలంటే గొట్టివాడ పంచాయతీకి రావాలి ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో అక్కడ కొండ ప్రాంతంలో వాగులు ఉద్ధృతంగా పారడం వలన ఇప్పటికే ఉన్నటువంటి రోడ్డు శిథిలావస్థలో చేరడం వలన ఊరిలో వాళ్ళు మొత్తం వచ్చే పరిస్థితి లేదు కాబట్టి ఆ రేషన్ డిపోకు సంబంధించిన వ్యక్తులు ఆ గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధముగా గతంలో అణుకు గ్రామస్తులు ఆ గ్రామంలోనే ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని చెప్పేసి కోరగా గతంలో పాఠశాల ఉండేదని ఇప్పుడు ఆ పాఠశాల లేకపోవడం వలన. ఇప్పుడు తుఫాన్ కారణంగా ఆ గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు గొట్టువాడ వచ్చి చదువుకోలేక ఆ గ్రామంలోనే ఉండిపోతున్నారని వెంటనే ఆ గ్రామంలోని పాఠశాల ఏర్పాటు చేసి టీచర్ని నియమించాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికార్లు స్పందించి ఆ గ్రామానికి %ఎ% రోడ్డు వెయ్యాలని డిమాండు చేశారు. అదే విధముగా ఆ గ్రామములో ఒక బి ఎస్ ఎన్ ఎల్ టవర్ కూడా ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమములో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మనబాల రాజేష్, గ్రామస్తులు సూరిబాబు, కొండబాబు, యువకులు, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాను నష్టనివారణలో జిల్లా యంత్రాగానికి అభినందనలు

## నలుగురిని రక్షించిన రెస్క్యూ బృందాలు

## హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత





**ఎస్.రాయవరం,అక్టోబరు31(శ్రీ చక్ర):** మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాగానికి హోం మంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారదానదికి గండి పడిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్బంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ శారదానది గట్టుకు జనావాస ప్రాంతాలలో ఎటువంటి గండ్లు పడకుండా జిల్లా యంత్రాగం కృషిచేసిందని, కాని విపత్కర పరిస్థితులలో రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారనానదికి గండి పడిన కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు విజయ కుమార్ గత రెండు రోజులుగా రాత్రిపగలు ఇక్కడే ఉండి జనావాసాలపైకి నీరుపోకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ గండి వలన సుమారు 400 ఎకరాలు పంటనష్టం జరిగిందని, ప్రాణనష్టం జరుగకుండా పొలాలలో చిక్కుకున్న నలుగురిని రెస్క్యూ బృందాలు రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో తాత్కాలికంగా గండిపూడ్చివేత పనులు చేపడుతున్నట్లు, సుమారు 35 వేల ఇసుకబస్తాలు సిద్ధంచేయడం జరిగిందని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి 2.50 కోట్లతో నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 2000 హెక్టార్లలో పంటనష్టం, 100హెక్టార్లతో ఉద్యానపంటలకు నష్టం జరిగిందని, ఎక్కడా విద్యుత్ అంతరాయం రాకుండా ముందుగా అవసరమైన విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ సిద్దంచేసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. తుఫాను సమయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసు, ఫైర్, గ్రామీణ నీటిసరఫరా, ఇరిగేషను, వైద్యశాఖ, విద్యుత్ శాఖ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది అందరికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అధునాతన ట్రాఫిక్ నియంత్రణ బారికేడ్స్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

## ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలి





**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అధునాతన ట్రాఫిక్ నియంత్రణ బారికేడ్ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సంధర్బంగా విలేకరులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు వినూత్నమైన కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రజలకు , విద్యార్దులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్దులు ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయకుండా అవగాహన కల్పించేందుకు ఒక ట్రాఫిక్ నమూనాను ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నమూనాను కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఆవిష్కరించామన్నారు. ఈ ట్రాఫిక్ నమూనాను విద్యా సంస్థల వద్దకు తీసుకు వెళ్ళి లైవ్ డెమో ఇచ్చి రహదారి నిబంధనల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. రాంగ్ పార్కింగ్ , సిగ్నల్ జంపింగ్ వంటివి చేయకుండా ఎలా ఉండాలి అనే విషయం పై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తామన్నారు. సామాజిక భాద్యత కలిగిన (జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ , కిమ్స్ హాస్పిటల్, బాలాజీ ఆయిల్స్, వస్త్రాలయ షాపింగ్ మాల్ ) దాతల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణకు 80 బారికేడ్స్ ను అందించారన్నారు. వారికి ధన్యవాధాలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్దీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం కు ముందుగా ట్రాఫిక్ పోలీసులు, షో రూమ్ ల యువకులు కలిసి హెల్మెట్ పై అవగాహనకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు మన్సురుద్దీన్ , కిమ్స్ హాస్పిటల్ సిఓఓ డా. సునీల్ కుమార్, జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సిఈఓ డా. చంద్రశేఖర్, బాలాజీ ఆయిల్స్ అధినేత షరఫ్ సత్యదేవ , వస్త్రాలయ షాపింగ్ మాల్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఎస్సై లు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

# విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ





**కోటవురట్ల, అక్టోబర్ 31(శ్రీ చక్ర ):** వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని కోటవురట్లలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ సమైక్యతకు పాటుపడతామని విద్యార్థులతో ఎస్సై రమేశ్ ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ పటేల్ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏఆర్టీ సుజాత పాల్గొన్నారు.

# పదవి వీరమణ పొందిన ఎస్సై ఎ. మహబూబ్ భాషాను సన్మానించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర) :** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కోర్టు మానిటరింగ్ సిస్టమ్ లో పని చేస్తున్న ఎస్సై ఎ. మహబూబ్ భాషా శుక్రవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సై ఎ. మహబూబ్ భాషా ను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన ఎస్సై మహబూబ్ భాషా కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





**నంద్యాల, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** పాణ్యం మండలం తొగర్చేడు గ్రామములో రైతులతో కలిసి మొంథా తుఫాన్ దెబ్బకు నష్టపోయిన మొక్క జొన్న, మిరప,పంటలను రైతులతో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మొంథా తుపాన్ కు దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప,పత్తి, మినుము పంటపొలాలు..వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇన్పుట్ సబ్సిడీ పరిహారం సక్రమంగా చెల్లించారు. ఇన్సూరెన్స్ ఉన్నవాళ్లకే పరిహారం అందించడం సరైనది కాదు..మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు వెంటనే కూటమి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు , పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు, తోగర్చెడు గ్రామ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 2 వ తేదీ పెద్దపాడు గుడి దగ్గర కురువలకు కార్తీక వనభోజనం

## గూడూరు మండల కురువ సంఘం అధ్యక్షులు కె.కృష్ణ పిలుపు



**కల్లూరు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** కల్లూరు మండలం పెంచికలపాడు గ్రామంలో శుక్రవారం గూడూరు మండల కురువ సంఘం అధ్యక్షులు కె. కృష్ణ పిలుపు మేరకు కురువల 23.కార్తీక వన భోజనం పోస్టర్లను ఆవిష్కరించారు. 2 వ తేదీన ఆదివారం నాడు పెద్దపాడు దగ్గర ఉన్న భీరప్ప గుడి దగ్గరకు ఉదయం 10.గంటలకు గూడూరు మండలంలోని కురువ కులస్తులు అందరు హాజరు కావాలని, ఈకార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరు అవుతారని ఆయనతెలిపారు. జిల్లా లోని ఎంపీ , జేపీటీసీలు ఎంపీటీసీలు సరుపంచులు హాజరు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కురువ సంఘం అధ్యక్షులు గాదె రాముడు, విజయ్, మద్దిలేటి, గాదె మోరీన్న, సుంకన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

గోసంరక్షణ ప్రాతి మానవుడి బాధ్యత
గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు
ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్

ఆలూరు: మన సంస్కృతిలో గోవుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉన్నదని, అటువంటి గోసంపదను రక్షించుకుంటేనే మన సంస్కృతిని రక్షించుకున్న వారమవుతామని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనం చేశారు. శుక్రవారం గోమాతకు పూజలు నిర్వహించి భక్తులందరితో ఈ దేశానికి, ధర్మానికి మూలాధారమైన గుడిని, గోవులను రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి నాలుగు రోజులపాటు కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ ప్రాతి మానవుడి బాధ్యత

## గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

## ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్







**ఆలూరు:** మన సంస్కృతిలో గోవుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉన్నదని, అటువంటి గోసంపదను రక్షించుకుంటేనే మన సంస్కృతిని రక్షించుకున్న వారమవుతామని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు స్వామి భక్తులకు పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనం చేశారు. శుక్రవారం గోమాతకు పూజలు నిర్వహించి భక్తులందరితో ఈ దేశానికి, ధర్మానికి మూలాధారమైన గుడిని, గోవులను రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి నాలుగు రోజులపాటు కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లిఖార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 50కి పైగా బారికేడ్లను బహూకరించిన కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు

- ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసుల విభాగానికి కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు 50కి పైగా బారికేడ్లను అందజేసింది. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్ద కిమ్స్ హాస్పిటల్స్, కర్నూలు ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమంలో ఈ బారికేడ్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కి, కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా. శేపూరి సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు పట్టణం మీదుగా, జాతీయ రహదారి వెళుతుంది, అలాగే పట్టణంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి, ప్రమాదాలను తగ్గించడానికి బారికేడ్లు ఎంతగానే ఉపయోగపడతాయన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ బారికేడ్లను అందించినందుకు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు. ట్రాఫిక్ సి ఐ మన్సూర్ గారి ఆధ్వర్యంలో తయారుచేసిన ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ మోడల్ ను ఆయన ప్రశంసించారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా. సునీల్ శేపూరి మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా మరియు ప్రజల భద్రత దృష్ట్యా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పోలీస్ విభాగంతో కలిసి ట్రాఫిక్ పోలీసులతో అవగాహన కార్యక్రమం కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను జయప్రదం చేద్దాం

ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు పిలుపు





**నిజామాబాద్, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** శుక్రవారం రోజున నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో లిసోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ గారి ఆదేశాల మేరకు, నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్, జిల్లా పిఆర్ఓ గాదరి లింగం అధ్యక్షతన "నిజామాబాద్ జిల్లా ప్రతినిధుల" సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నేషనల్ జనరల్ సెక్రటరీ హనుమ గౌడ్, స్టేట్ వర్కింగ్ కమిటీ చైర్మన్ నీరడి లక్ష్మణ్, స్టేట్ లీగల్ అడ్వైజర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ బాలేకర్ సుజిత్, స్టేట్ డైరెక్టర్ మాలెపు నారాయణ, క్రైమ్ అండ్ స్టేట్ డ్రగ్స్ ప్రివెన్షన్ సెల్ స్టేట్ చైర్మన్ వాగ్మోరె సోపాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా కల్పింపబడిన హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్తూ అన్యాయం, అక్రమం జరిగిన చోట ప్రశ్నించి, బాధితుల పక్షాన నిలబడడమే నిజమైన కార్యకర్తల లక్షణమని, యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీటిపై సమాజంలో అవగాహన కల్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. డిసెంబర్ 10 2025 రోజున ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి సుధాకర్, జిల్లా చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ కొక్కు రాజేంద్రప్రసాద్, వైస్ చైర్మన్ సాయి కిరణ్ గౌడ్ మరియు ఈ.రాజశేఖర్,,కట్ట రాజు, జిల్లా కన్వీనర్ నరేష్ నందిపేట్ మండల చైర్మన్ బ్యాగరి సంజీవ్ రూరల్ చైర్మన్ హనుమంత్ మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి






**కర్నూలు లీగల్, అక్టోబర్ 31(శ్రీ చక్ర):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, మాదక ద్రవ్యల నిర్మూలనపై అవగాహన బైక్ ర్యాలీ కర్నూలు జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి మాట్లాడుతూ తాగి వాహనం నడపడం వలన ప్రమాదాలకు గురైతే తాను మరణించడమే కాక మిగతా వారి జీవితలు నాశనం అవుతుంది అన్నారు. మాదక ద్రవ్యలను తీసుకోవడం వలన జీవితాలు నాశనమవుతాయని తెలిపారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం లో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి అని తెలిపారు. ప్రజలలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై, ట్రాఫిక్ రూల్స్, మాదక ద్రావ్యల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఈ బైక్ ర్యాలీ ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీ లో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, మొదటి అదనపు జిల్లా జడ్జ్ పి. కమలాదేవి, 7వ అదనపు జిల్లా జడ్జి వి. లక్ష్మీరాజ్యం, సిబిఐ కోర్టు జడ్జి ఎం.శోభారాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజినమ్మ, అనూష, కర్నూలు రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భరత్ చవాన్, కర్నూలు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, దిశా సిఐ రామానాయుడు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటీర్స్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నాలి





**మార్కాపురం అక్టోబర్ 31 శ్రీ చక్ర:** మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలి లికార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 3వ వార్డ్ డ్రైవర్స్ కాలనీనందుమాజీఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమంలిఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.

## వృత్తి ధర్మాన్ని కాపాడటంలో సోమశేఖరరావు ఆదర్శనీయులు.

**రామచంద్రపురం, అక్టోబర్ 31(శ్రీచక్ర):** రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ,కోనసీమ డి ఐ ఈ ఓ గా రెండు పదవులు నిర్వహించి , వృత్తికి అంకితమై పదవీ విరమణ చేస్తున్న వనము సోమశేఖరరావు ఉపాధ్యాయ గురు ధర్మాన్ని కాపాడడంలో ఆదర్శనీయులని పలువురు వక్తలు కొనియాడాలు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఏ.వీరన్న మాస్టారు అధ్యక్షతన ప్రిన్సిపల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనుము సోమశేఖర రావు శ్రీలక్ష్మీ సత్య మురళి దేవి దంపతులను ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా పూలమాలలతోనూ శాలువాలతోను ఘన సత్కారచేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ జగదీశ్వరరావు పాకా చంద్రరావు మండపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ అప్పలరాజు సోమశేఖర రావు ,కుటుంబ సభ్యులు రాజు ,గాయత్రి నాగ సత్యనారాయణ ,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కల్పన సుబ్బారావు సునీత్ సునీత లలిత జ్యోతి శ్రీదేవి అసేన్ వెంకటేష్, ఎం శ్రీనివాస్ ,వెంకటరెడ్డి సాయి మాస్టారు, అనుపమ , దిలీప్ కుమార్, రోషిణి ,కృష్ణమూర్తి గణేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రీయ ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ

యూనిటీ రన్ ను జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా






**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల చివరి రోజు సంధర్భంగా శుక్రవారం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ కర్నూలు పోలీసులు యూనిటీ రన్ ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ సంధర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సివిల్ , ఎఆర్, ఎపిఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, ఎన్ సి సి విద్యార్థులు ఏక్తారన్ లో పాల్గొన్నారు. అనంతరం ఈ ఐక్యతా పరుగు జిల్లా పోలీసు కార్యాలయం ( కొండారెడ్డి బురుజు ) నుండి ప్రారంభమై రాజ్ విహార్ కూడలి వరకు కొనసాగింది. ఈ యూనిటి రన్ లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు కర్నూలు అడిషనల్ ఎస్పీ బహుమతులను అందజేశారు. ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న జాతీయ ఐక్యతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకుంటారన్నారు. పటేల్ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో ఆయన చేసిన కృషి గురించి అవగాహన కల్పించడమే ఈ వేడుక యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. భద్రత, సమగ్రత పరంగా అందరం కలిసి దేశాన్ని రక్షించుకుంటామని అక్టోబర్ 31 ని ఐక్యతా దినంగా జరుపుకుంటున్నామన్నారు. దేశ సమైక్యతను, ఐక్యమత్యాన్ని కాపాడాతామని ఈ సందేశాన్ని అందరికి తెలియజేసే విధంగా అందరూ పెద్ద సంఖ్యలో యూనిటీ రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. " దేశం యొక్క ఐక్యత , సమగ్రత, భద్రతను కాపాడడానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని నా తోటి వారందరిలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను. పటేల్ దార్శనికత మరియు చర్యల వల్ల సాధ్యమైన నా దేశం యొక్క ఏకీకరణ స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా దేశం యొక్క అంతర్గత భద్రతను నిర్ధార్ధించడానికి నా స్వంత సహాకారం అందించాలని నేను నిర్ణయించుకున్నానని ఈ పై ప్రతిజ్ఞ ను అడిషనల్ ఎస్పీ అందరికి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, పోలీసువేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, కర్నూలు పట్టణ సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, సివిల్ , ఎఆర్, ఎపిఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి





వార్డులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి

జిల్లాలో లెప్రసీ (కుష్టు వ్యాధి) నిర్మూలన దిశగా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి

హాస్పిటల్ లో నీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కుర్నోలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర ):** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని వార్డుల్లో తిరిగి రోగులకు వైద్య సేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూరో సర్జరీ, రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్, మానసిక రోగుల వార్డు, డెర్మటాలజిస్ట్ వార్డు, ఫిమేల్ ఆర్థో, మేల్ ఆర్థో తదితర వార్డ్ లను కలెక్టర్ పరిశీలించి రోగుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ట్రీట్మెంట్ తీసుకుంటున్న తిమ్మప్ప అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎక్కడ నుండి వచ్చారు, ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారని ఆరా తీశారు..వివరాలు తెలుసుకుని, అతనికి ఐ సి యు లో బెడ్ సిద్ధం చేయాలని కలెక్టర్ జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్న ఇతర రోగులతో మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు? సరైన సమయానికి మందులు ఇస్తున్నారా? భోజనం ఏ విధంగా ఉంది అని కలెక్టర్ పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. 39 ఏళ్ల వయస్సు ఉన్న రహీమ్ అనే పేషెంట్ కేస్ షీట్ ను కలెక్టర్ పరిశీలిస్తూ, ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్ ను పరిశీలిస్తూ ఇటీవల బస్సు ప్రమాదానికి గురై ట్రీట్మెంట్ తీసుకుంటున్న గుణ సాయి అనే వ్యక్తితో మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు అని ఆరా తీశారు. వైద్యులతో కూడా మాట్లాడారు.. గుణ సాయి ఆరోగ్యం మెరుగయిందని వైద్యులు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ను పరిశీలిస్తూ, గుండె సంబంధిత వైద్యం తీసుకుంటున్న దేవదానం కుటుంబ సభ్యులతో మాట్లాడారు..రోగుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఫిమేల్ ఆర్థో, మేల్ ఆర్థో వార్డులను పరిశీలించారు. న్యూరో సర్జరీ వార్డు లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న 14 ఏళ్ల వయస్సు ఉన్న ప్రకాష్ తో కలెక్టర్ మాట్లాడారు..అన్ని వార్డులలో రోగులతో మాట్లాడారు.. ఆరోగ్యం ఎలా ఉంది? ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు ?? సరైన సమయానికి మందులు ఇస్తున్నారా?? భోజనం ఏ విధంగా ఉంది అని కలెక్టర్ పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులతో మాట్లాడుతూ, ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లాలో లెప్రసీ (కుష్టు వ్యాధి) నిర్మూలన దిశగా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ లెప్రసీ అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, హైజీన్ పాటించాలని, నీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..న్యూరో సర్జరీ, యూరాలజీ ఆపరేషన్ థియేటర్ లను డిసెంబర్ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎంఎస్ఐడిసి ఇంజనీర్ లను ఆదేశించారు. కలెక్టర్ వెంట జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఇంచార్జి డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్, జి హెచ్ ఏఓ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించండి

అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు, అక్టోబర్, 31 (శ్రీచక్ర):** ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గత వారం భోజనం కొంచెం కారంగా ఉండాలని ప్రజలు సూచించడంతో, ఆ మేరకు భోజనం అందించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పుడు రుచిలో మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రజలు సానుకూలంగా స్పందించి, భోజనం రుచికరంగా ఉంది, నాణ్యత బాగుంది అని తెలిపారు. భోజనం తక్కువ కాకుండా ప్రతి ఒక్కరికీ సరిపడే విధంగా అందించాలని కలెక్టర్ సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. మధ్యాహ్నం సుమారు 650 టోకెన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి టోకెన్ల సంఖ్యను పెంచే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, భోజన ప్రాంగణం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలి









డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు ముమ్మరం చేయాలి

తనిఖీలు ముమ్మరం చేసి జైలు శిక్షలు పడే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలి

ఎక్కడైనా చిన్నపాటి గొడవలు జరిగితే సహించేది లేదు... గట్టిగా పని చేయాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల పరిరక్షణే లక్యంగా గట్టిగా పనిచేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. సంవత్సరాంతానికి 2 నెలలే మిగిలి ఉందని క్రైమ్ రేట్ బాగా తగ్గించాలన్నారు. ప్రాపర్టీ రికవరీలు పెంచాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేయాలన్నారు. మద్యం తాగిన వాహనాలు నడిపిన వారికి జైలు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడూ ఎఫెక్టివ్ గా పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నందున మండలాలలో, గ్రామాల్లో ఏ చిన్న పాటి గొడవలు జరగకుండా కౌన్సిలింగ్ చేయాలన్నారు. అవసరం అయితే పిడి యాక్టులు నమోదు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను సిసిటిఎన్ లో అప్ డేట్ చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎస్పీ గారి స్పెషల్ టీం పోలీసులతో ప్రత్యేక దాడులు నిర్వహిస్తామన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కేసులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. కర్నూలులో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయడం పై పోలీసు అధికారులను , సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. అనంతరం ప్రధానమంత్రి పర్యటనలో, వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈగల్ టీంకు సంబంధించిన సోషల్ మీడియా (ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్) ను కర్నూల్ జిల్లా పోలీసులు ఫాలో కావడానికి ఈగల్ టీం క్యూ ఆర్ కోడ్ ను అనుసరించాలని ఆ పోస్టర్ ను జిల్లా ఎస్పీ ఆవిష్కరణ చేశారు. అనంతరం వ్యాస్ ఆడిటోరియం కి ఎదురుగా జిల్లా ఎస్పీ మొక్కను నాటారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి, సిఐలు , ఎస్ఐలు,ఈగల్ టీమ్ ఎస్సై సుజన్ కుమార్ పాల్గొన్నారు.

# ఐఐటీ ముంబై, కళాశాలల విద్య ఒప్పందం పొడిగింపు




రాష్ట్ర కళాశాలల విద్య, ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు మధ్య ఉన్న అవగాహన ఒప్పందాన్ని మరో ఏడాది పొడిగించారు. గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ ఆకాంక్ష సాయిని, ఐఐటీ ముంబై ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది.గత మూడేండ్ల నుంచి కొనసాగిన ఒప్పందం ప్రకారం డిగ్రీ కాలేజీలలో విద్యార్థులకు ఐటీ నైపుణ్యాలు, కంప్యూటర్ సంబంధిత సాంకేతిక అం శాలలో యానిమేషన్‌లో శిక్షణ ఇప్పించారు. 50 ప్రభుత్వ కళాశాలలో 50 వేల మందికిపైగా విద్యార్థులను శిక్షణ పూర్తిచేసుకోగా, వీరికి సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ఐఐటీ ముంబై స్పోకెన్ ట్యుటోరియల్ ప్రాజెక్టు నేషనల్ కోఆర్డినేటర్ జీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్లకు భారీ రిలీఫ్.. ఇక క్లయిమ్ ఫైలింగ్ ఈజీ..!




ఈపీఎఫ్ఓలో సబ్‌స్క్రైబర్లకు భారీ రిలీఫ్ లభించనున్నది. ఈపీఎఫ్ఓ సబ్‌స్క్రైబర్లు అనారోగ్యం, పిల్లల ఉన్నత విద్య అవసరాలు, ఇతర ఎమర్జెన్సీ అవసరాల కోసం తమ ఈపీఎఫ్ ఖాతాల నుంచి నగదు విత్ డ్రా కోసం క్లయిమ్‌లు దాఖలు చేస్తుంటారు. అలా క్లయిమ్ దరఖాస్తు చేస్తున్నప్పుడు చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ చేయాల్సి వచ్చేది. ఇక నుంచి అలా బ్యాంక్ చెక్ లీఫ్, అటెస్టెడ్ బ్యాంక్ పాస్ బుక్ ఫోటోలు అప్ లోడ్ నిబంధనను సడలించినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది.అలా ఆన్‌లైన్‌లో తమ ఖాతాదారులు దాఖలు చేసే క్లయిమ్స్ పరిష్కారం వేగవంతం చేయడానికి ఈ సడలింపు ఉపకరిస్తుంది. తన సబ్ స్క్రైబర్ల సొంత ఖాతా గల బ్యాంక్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్పీసీఐ) ద్వారా వారి కేవైసీ వివరాలను ఈపీఎఫ్ఓ నేరుగా చెక్ చేస్తుంది. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ (డీఎస్‌సీ) వినియోగం ద్వారా ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్ల బ్యాంకు ఖాతాలను వారు పని చేస్తున్న సంస్థలు ధృవీకరిస్తాయి. అలాగే సబ్ స్క్రైబర్లు సమర్పించే ఈధార్ నంబర్‌ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) ధృవీకరిస్తుంది.

# ఇప్పటివరకు చూడని బర్డ్ ఫ్లూతో వ్యక్తి మృతి

**డబ్ల్యూహెచ్ఓ**




అనే బర్డ్ ఫ్లూ వల్ల మెక్సికోలో ఒక వ్యక్తి మరణించాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ఇప్పటి వరకు మానవునిలో ఈ లక్షణాలు చూడలేదని పేర్కొంది.మెక్సికోలోని పౌల్ట్రీలో ఉన్నట్లు గుర్తించామని, అయితే అది మనిషికి ఎలా సోకిందో స్పష్టంగా తెలియదని పేర్కొంది. బర్డ్ ఫ్లూలో అనేక రకాలు ఉన్నాయి. యుఎస్ లోని పాడి ఆవు మందలకు సోకిన ముగ్గురు వ్యవసాయ కార్మికులకు సోకడంతో వారిలో స్వల్ప లక్షణాలు గుర్తించాము. అనేది అలాంటిది కాదని పేర్కొంది. మెక్సికో నగరంలో ఆసుపత్రిలో చేరిన 59 ఏళ్ల వ్యక్తి జ్వరం, శ్వాస ఆడకపోవడం, విరేచనాలు, వికారం వంటి వాటితో బాధపడుతూ ఏప్రిల్ 24న మరణించాడని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మెక్సికో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణంపై స్పందిస్తూ వ్యక్తి నుండి వ్యక్తికి బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మెక్సికోలోని మరణించిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తులను పరీక్షించినప్పటికీ ఇప్పటివరకు మానవ కేసులు కనుగొనబడలేదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.


# అంతరిక్షంలో వెయ్యి రోజులు.. రష్యా వ్యోమగామి ఒలెగ్ రికార్డు



అంతరిక్షంలో వెయ్యి రోజుల పాటు గడిపి ఓ రష్యా వ్యోమగామి రికార్డు సృష్టించారు. ఒలెగ్ కొనొనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. మంగళవారం నాటికి ఆయన వెయ్యి రోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్న వ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కాస్మోస్ బుధవారం ప్రకటించింది.2024 సెప్టెంబర్ 23 వరకు ఆయన అంతరిక్షంలోనే ఉండనున్నారు. అప్పటికి 1,110 రోజులు అంతరిక్షంలో ఉన్నట్టు అవుతుంది. కాగా, ఒలెగ్ తర్వాత 878 రోజుల 11 గంటల 29 నిమిషాల 48 సెకన్ల పాటు అంతరిక్షంలో ఉన్న రికార్డును రష్యాకే చెందిన గెన్నడీ పడల్కా 2015లో సృష్టించారు.

# కొరియన్ ద్వీపకల్పంపై బి-1బి బాంబర్ చక్కర్లు

## ఏడేళ్ల తర్వాత రంగంలోకి దించిన అమెరికా



సియోల్: ఆయుధ పరీక్షలతో దూకుడు ప్రదర్శిస్తున్న ఉత్తర కొరియాకు హెచ్చరికగా అమెరికా తన బి-1బి బాంబర్‌ను రంగంలోకి దించింది.బుధవారం కొరియన్ ద్వీపకల్పంపై ఇది గగనవిహారం చేసింది. దక్షిణ కొరియాతో కలిసి బాంబింగ్ విన్యాసాలను నిర్వహించింది. ఏడేళ్లలో ఈ బాంబర్ ఈ ప్రాంతంలో గగనవిహారం చేయడం ఇదే మొదటిసారి. ఈ విన్యాసాల్లో అమెరికా, దక్షిణ కొరియాలకు చెందిన అనేక యుద్ధ విమానాలు పాల్గొన్నాయి.వీటిలో బి-1బి బాంబర్.. జాయింట్ డైరెక్ట్ అటాక్ మ్యునిషన్ (జ్యేడామ్) అనే బాంబులను జారవిడిచింది. చివరిసారిగా ఈ బాంబరు 2017లో కొరియా ద్వీపకల్పంపై గగనవిహారం చేసింది. జేడ్యామ్ అనేది ఒక మార్గనిర్దేశక వ్యవస్థ. ఇది సంప్రదాయ అన్‌గైడెడ్ బాంబులను మరింత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించగల జీపీఎస్ గైడెడ్ ఆయుధాలుగా మారుస్తుంది. అమెరికాకు చెందిన యుద్ధ విమానాలు, బాంబర్లు, డ్రోన్లు ఈ జేడ్యామ్‌లను ప్రయోగించగలవు. రష్యా దాడులను ఎదుర్కోవడానికి వీటిని ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తోంది.

# ఎట్టకేలకు నింగిలోకి బోయింగ్ వ్యోమనౌక




మూడోసారి రోదసిలోకి పయనమైన సునీతా విలియమ్స్సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌కేప్ కెనావెరాల్: ఏళ్ల తరబడి జాప్యం తర్వాత బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ వ్యోమనౌక బుధవారం నింగిలోకి పయనమైంది.ఇందులో భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు బయల్దేరారు. వీరు గురువారం ఈ కేంద్రాన్ని చేరుకుంటారు. అక్కడే వారం బస చేస్తారు. తిరిగి స్టార్‌లైనర్‌లో భూమికి తిరిగొస్తారు.ఈ వ్యోమనౌకకు ఇది తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర. దీన్ని గత నెల మొదటి వారంలో రోదసిలోకి ప్రయోగించేందుకు తొలిసారిగా సన్నాహాలు జరిగాయి. అయితే రాకెట్‌లో సమస్యలు రావడంతో చివరి నిమిషంలో ప్రయోగాన్ని నిలిపివేయాల్సి వచ్చింది. గతవారం మరోసారి స్టార్‌లైనర్ ప్రయోగానికి ప్రయత్నించగా..సాంకేతిక ఇబ్బందులతో ఆపేయాల్సి వచ్చింది. మూడో ప్రయత్నంలో బుధవారం ఈ వ్యోమనౌక నింగిలోకి బయల్దేరింది. ఈ యాత్ర విజయవంతమైతే.. ఐఎస్ఎస్‌కు వ్యోమగాములను పంపడానికి మరో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ సంస్థ సేవలే ఆధారమవుతున్నాయి. సునీతా విలియమ్స్‌కు ఇది మూడో అంతరిక్ష యాత్ర.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.. మంత్రి టీజీ భరత్

**కర్నూలు, అక్టోబర్ 31 (శ్రీచక్ర):** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు పరిధిలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ పార్కులో 15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పామన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కార్పొరేటర్ శివమ్మ, వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పామన్న, పార్టీ నాయకులు అబ్బాస్, జేమ్స్, రవికుమార్, బూత్ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని 15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పామన్న పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ దసరా పర్వదినం సందర్భంగా తాను విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. అలాంటి వారి సేవలను గుర్తించి వారికి ఇలాంటి ప్రోత్సాహకాలను అందజేయడం అభినందనీయమని తెలియజేశారు. నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కర్నూల్ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు అవసరమైన కృషి చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పార్టీ కార్పొరేటర్లతో పాటు నాయకులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించి నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.




# దర్భగూడెంలో జపమాల మేరీ మాతా పండుగ ఘనంగా





**జీలుగుమిల్లి అక్టోబర్ 31( శ్రీ చక్ర):** జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలోని ఆర్‌సీయం చర్చ్‌లో శుక్రవారం జపమాల మేరీ మాతా పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరు మేత్రాసనం ప్రోక్యురేటర్ గురువు బేతంపూడి రాజు ప్రధాన అతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు విశ్వాసపూర్వకంగా మాస్ ప్రార్థనల్లో పాల్గొని మేరీ మాత ఆశీర్వాదాలు పొందారు. చర్చ్ గురువులు అంతయ్యా, సహాయ గురువు హృదయ్‌రాజ్ ఆధ్వర్యంలో పండుగ ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించగా, సంఘ పెద్దలు, యువక సంఘ సభ్యులు, మహిళా భక్తులు చురుకుగా పాల్గొన్నారు. జపమాల పూజలు, స్తోత్ర గానాలు, దివ్యబలులు, దీపారాధనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో చర్చ్ పరిసరాలు భక్తిమయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రోక్యురేటర్ గురువు బేతంపూడి రాజు మాట్లాడుతూ ు "మేరీ మాత ప్రేమ, శాంతి, విశ్వాసాలకు ప్రతీక. ప్రతి కుటుంబంలో ప్రార్థన సంస్కృతి పెరగాలి" అని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు ఆశీర్వాద జలాలను పంపిణీ చేశారు. పండుగను పురస్కరించుకుని చర్చ్ ప్రాంగణం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించబడింది. స్థానిక భక్తులు, పిల్లలు, యువతరం ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

# ప్రకృతి వ్యసాయ యూనిట్ కేంద్రం ప్రారంభం



**కోట అక్టోబర్ 31 (శ్రీచక్ర):** నాయుడుపేట డివిజన్ కోట మండలం తిన్నెలపూడి యూనిట్ లో డీపీఎం,ఏడీపీఎమ్ ఆదేశాల మేరకు తిన్నెలపూడి గ్రామంలో బి ఆర్ సీ ఓనర్ భాగ్యమ్మ ప్రకృతి వ్యవసాయ,ఇన్పుట్స్,అవుట్ పుట్స్ ఎన్ పీఎం షాప్ ను ఎన్పీఎం ఎమ్ టి.సత్యనారాయణ సూచనల మేరకు గ్రామ సర్పంచ్ కే.పెంచలయ్య చేతుల మీదుగా షాప్ ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పీఎం ఎమ్ సత్యనారాయణ,ఎన్ పీఎం ఇంచార్జి గంగా వేణు బిఆర్సీ ఓనర్ భాగ్యమ్మ ఎమ్ ఏ పద్మమ్మ, ఏపీసీన్ఫ్ క్యాడర్స్,న్యూ ఐసీఆర్పీ,గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. మీ కాలేయానికి ప్రమాదం పొంచి ఉన్నట్లే !



కాలేయం.. శరీరంలో అతి కీలకమైన అవయవం. ఇది అతిపెద్ద గ్రంథి. ఒక్క కాలేయమే దాదాపు అయిదొందల విధులు నిర్వర్తిస్తుంది. చర్మం తరువాత ఒక్క కాలేయానికే పునరుత్పత్తి సామర్థ్యంఉంది. దాదాపు డెబ్బయి అయిదు శాతం దెబ్బతిన్నా కూడా.. తక్కిన పావు భాగంతోనే కాలేయం తన విధులను నిర్వహించగలదు. అంతేకాదు, ఆరోగ్యకరమైన జీవనశైలితో శిథిలమైన భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగల అసాధారణ శక్తి కాలేయానికి ఉంది. మనిషి మరణించే వరకూ ఆ పునరుత్పాదక శక్తి కొనసాగుతుంది. అంటే కాలేయం తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి.. ఆ లోపాల్ని సరిదిద్దుకోవడానికి మనిషికి అవకాశం ఇస్తుందన్నమాట. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారుతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది.మద్యపాన వ్యసనం, హెపటైటిస్-బి, సి వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఎక్కువమందికి కాలేయ వ్యాధులు దాపురిస్తున్నాయి. ఆ రుగ్మతకు సంకేతంగా మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. దాన్ని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోవాలి. లేదంటే, అది కాస్త ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్- ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు మరీ ప్రమాదకరం. హఠాత్తుగా మరణం ముంచుకొస్తుంది. కలుషితమైన నీళ్లు, ఆహారం నుంచి హెపటైటిస్-ఎ, ఇ వైరస్‌లు శరీరంలో ప్రవేశిస్తాయి. దీర్ఘకాలంపాటు మితిమీరిన మద్యపానం అలవాటు.. కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. దీంతో, లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది.ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోహెపటైటిస్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి, సి దశ ప్రారంభంలో కాలేయ కణాలు చాలావరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. ఇక పిల్లల్లో కనిపించే కాలేయ వ్యాధులు చాలావరకు పుట్టుకతో వస్తున్నవే. శరీరధర్మాలకు సంబంధించినవే. విల్సన్ డిసీజ్, బైల్ డక్ట్స్ లేకపోవటం, కురుపులు వంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్యలు ఉన్న పిల్లల కాలేయం భవిష్యత్తులో పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది.కాలేయం దెబ్బతినటం ఓ ప్రమాద సంకేతం. ముందుగానే గుర్తించగలిగితే క్యాన్సర్ సహా వివిధ కాలేయ వ్యాధులను ఔషధాలతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిస్థితి చేజారిపోతుంది. కాలేయ వ్యాధులు సోకినా కూడా.. ఆ లక్షణాలు బయటపడటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ సుదీర్ఘ కాలంలో కాలేయ కణాలు క్రమంగా మృతిచెందుతూ వస్తాయి. దీంతో 'లివర్ స్కార్' ఏర్పడుతుంటుంది. ఇది కాలేయాన్ని పూర్తిగా కప్పేసేటప్పటికి రోగలక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోయి ఉంటుంది. ఈ పరిస్థితికి చేరేలోగా కాలేయానికి కష్టాలు మొదలైపోతాయి. ఆ సంకేతాలూ కనిపిస్తాయి. కళ్లు పచ్చబడతాయి. దురద బాధపెడుతుంది. ఆకలి మందగిస్తుంది. నీరసంగా ఉంటుంది. ఎప్పుడూ నిద్రమత్తే. కడుపులో వికారంగా అనిపిస్తుంది. ఏకాగ్రత కుదరదు. జ్ఞాపకశక్తి మందగిస్తుంది. చివరికి కోమాలోకి జారిపోతారు.కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు డాక్టర్లలో కూడా దాదాపు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. అత్యాధునిక సర్జరీతో క్యాన్సర్ కణుతులను పూర్తిగా తొలగించటం సాధ్యమవుతున్నది. కణితి 3- 5 సెంటీమీటర్లు ఉంటే ఆర్ఎఫ్ఏ, టీఏసీఈ వంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు మూడేండ్లలో మళ్లీ కాన్సర్ వచ్చే ముప్పు ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైతే ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణుతులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చినవారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు. ఇలాంటి కేసులలో తొంభై అయిదు శాతం వరకు కాలేయ మార్పిడి సర్జరీలు విజయవంతం అవుతున్నాయి. ఇటీవలి కాలంలో కాలేయ వ్యాధుల చికిత్స ఆధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు, కాలేయ



మార్పిడి సర్జరీలు ఎక్కువ శాతం విజయవంతం అవుతుండటం కాలేయ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కలిగిస్తున్నాయి.వివిధ కారణాలతో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు రోగి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గాంతరం. పాడైన కాలేయాన్ని తీసేసి.. ఆ స్థానంలో ఆరోగ్యకరమైన కాలేయాన్ని అమర్చటానికి లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ చేస్తారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని కానీ లేదా కొంతభాగాన్ని కానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాల్లో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతిచెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే మార్పిడి చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో రక్తం గ్రూపు కలిసిన కుటుంబసభ్యులు, బంధువులు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంతభాగాన్ని తెంచుకున్నప్పటికీ దాతలు మిగిలిన భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతారు. కోల్పోయిన భాగం కొద్ది వారాల్లోనే పూర్వపు పరిమాణానికి పెరుగుతుంది. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది.మార్పిడి రెండు రకాలుఅయితేమద్యపానం, డ్రగ్స్‌కు అవాటుపడిన, ఇన్ఫెక్షన్స్, గుండె ఊపిరితిత్తులు- నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు కాలేయ దానానికి అనర్హులు. ఇలాంటి ఆరోగ్య సమస్యలు లేని యాభై ఏండ్ల లోపు రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. బంధువులు ముందుకు రాకపోయినా, వచ్చినవాళ్లు ఆరోగ్యపరంగా అర్హులు కాకపోయినా.. కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్‌దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలి. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్న మాట. మొదటిది, జీవించి ఉన్న దాత శరీరం నుంచి సేకరించిన దాన్ని అవసరమైన వారికి అమర్చటం. రెండోది బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి సేకరించడం. కాలేయం అందుబాటులోకి వచ్చిన వెంటనే వ్యాధిగ్రస్తుడిని ఆపరేషన్‌కు సిద్ధంచేస్తారు. బంధువు (లైవ్ డోనార్) నుంచి కాలేయం తీసుకుంటున్న పక్షంలో వేర్వేరు ఆపరేషన్ థియేటర్లలో ఒకేసారి



ఇద్దరికీ సర్జరీ చేస్తారు.అదే బ్రెయిన్‌డెడ్ వ్యక్తి నుంచి సేకరిస్తున్నట్లయితే ఆ కాలేయం రాగానే శస్త్రచికిత్స మొదలుపెడతారు. ఆపరేషన్ పూర్తికావటానికి నాలుగు నుంచి పద్నాలుగు గంటల సమయం పడుతుంది. ఒక డాక్టర్ల బృందం వ్యాధిగ్రస్తుడి శరీరం నుంచి పనిచేయని కాలేయాన్ని తీసివేస్తుంటే మరో బృందం మంచి కాలేయాన్ని మార్పిడికి సిద్ధం చేస్తుంటుంది. ఇవి పూర్తికాగానే ఆరోగ్యవంతమైన కాలేయాన్ని వ్యాధిగ్రస్తుడిలో అమర్చే సర్జరీ జరుగుతుంది. ఆరోగ్యవంతమైన దాన్ని అమర్చి రక్తనాళాలు, బైల్ డక్ట్స్‌ను కలిపిన వెంటనే కొత్త కాలేయంలోకి రక్తప్రవాహం ప్రారంభమవుతుంది.ఇలా అమర్చిన కాలేయాన్ని రిజెక్షన్ (కొత్తగా అమర్చిన అవయవాన్ని శరీరం తిరస్కరించి రోగనిరోధక వ్యవస్థ దానిపైన దాడిచేయటం) నుంచి కాపాడి, కొత్త వ్యక్తి శరీరంతో సర్దుకుపోయేందుకు డాక్టర్లు ఇంజక్షన్లు, ఇతర మందులు ఇస్తారు. రక్తస్రావం, సంక్రమణ వ్యాధుల నుంచి కాపాడతారు. అదే సమయంలో మార్చిన కాలేయాన్ని కాపాడుకుంటూ అది సరిగ్గా పనిచేసేట్లు చూసుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను మార్పిడి చేయించుకున్న వ్యక్తికి, కుటుంబానికి తెలియజేస్తారు. కాలేయ మార్పిడి చేయించుకున్న వారు పూర్తిగా కొలుకున్న తరువాత కొద్దివారాలు విశ్రాంతి తీసుకుని తమ జీవితాన్ని తిరిగి ప్రారంభించగలుగుతారు.

## తొలిదశలోనేజ

ముందస్తు పరీక్షలుమద్యపాన వ్యసనపరులు, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధిగ్రస్తులు లివర్ స్కార్ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా.. ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియెంట్ ఎలాస్టోగ్రఫీ) ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించవచ్చు. ఇక వివిధ వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి ఆ తీవ్రతను మూడు దశలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి.. 'చైల్డ్ పగ్ స్టేజెస్'గా వర్గీకరించారు. 'ఎ' చైల్డ్ దశలోనే డాక్టర్‌ను సంప్రదిస్తే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్సచేసి పూర్తి సాధారణ పరిస్థితికి తీసుకురావచ్చు. మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్ ) దశల్లో కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవటానికి అవకాశం ఉంటుంది. పరిస్థితి పూర్తిగా విషమించిన దశతో పోలిస్తే మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు పది శాతాన్ని మించదు. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజికి మారేదశలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు.

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.


**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

# సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుంబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

# మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెల్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.


# భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.





# మొన్న త్రిష.. నేడు నయనతార.. హీరోయిన్స్ ఇళ్లకు బాంబు బెదిరింపులు!

గత కొన్ని రోజుల క్రితం హీరో విజయ్ దళపతి ఇంటిపై బాంబు బెదిరింపులు రాగా.. ఇటీవల ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఇంటిపై కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి సినీ సెలబ్రిటీలకు బాంబు బెదిరింపులు అత్యంత సంచలనంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం హీరో విజయ్ దళపతి ఇంటిపై బాంబు బెదిరింపులు రాగా.. ఇటీవల ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్ ఇంటిపై కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇప్పుడు నయనతార ఇంటికి కూడా బాంబు బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. తాజాగా నయనతార నివాసంలో పేలుడు పరికరం ఉందని హెచ్చరిస్తూ.. చెన్నైలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి ఒక ఈమెయిల్ వెళ్లిందట. దీంతో అప్రమత్తమైన తేనాంపేట్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని.. నయనతార నివాసంలో సమగ్ర తనిఖీ నిర్వహించారు. అయితే వారి పరిశోధనలో అక్కడ ఎటువంటి పేలుడు పరికరాలు లభించలేదని, ఇది కేవలం ఫేక్ బెదిరింపు అంటూ పోలీసులు స్పష్టం చేశారు. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? ఇదిలా ఉండగా.. చెన్నైలోని వీనస్ కాలనీలో నయనతార ఇంటికి తాళం వేసింది. కారణం ప్రస్తుతం ఆమె షూటింగ్ నిమిత్తం తమిళనాడు వెలుపలే ఉన్నారు. ప్రస్తుతం ఆమె నివాసంలో కేవలం భద్రత సిబ్బంది మాత్రమే ఉంటున్నారు. వీనస్ కాలనీలోని నయనతార ఇల్లు 7, 000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఒక విలాసవంతమైన బంగ్లా.. ఇది స్టూడియోగా కూడా ఉపయోగపడుతుంది. వివాహం అనంతరం ఈ ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించుకుంది నయనతార. ఇప్పుడు ఆ ఇంటికి బెదిరింపు కాల్స్ రావడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేయగా.. ఇది నకిలీ బెదిరింపులు అంటూ పోలీసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ విషయం తెలిసి అటు నయనతార.. విఘ్నేష్ శివన్ తో పాటు ఇటు అభిమానులు కూడాఊపిరి పీల్చుకుంటున్నారు. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? ఇకపోతే గత వారం రోజులుగా కనీసం 10 ప్రదేశాలను పేర్కొంటూ దుండగులు పంపిన బాంబు బెదిరింపులు, చెన్నై పోలీసులను ఒక్కసారిగా గందరగోళానికి గురిచేసాయి. విజయ్, త్రిష , శేఖర్ నివాసాలతో పాటు సీఎం స్టాలిన్ నివాసం అలాగే గవర్నర్ నివాసం పై కూడా ఇలా నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అలర్ట్ అయిన అధికారులు బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలు వెంటనే విస్తృత తనిఖీల కోసం రంగంలోకి దిగగా.. అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. కోలీవుడ్ కంటే టాలీవుడ్ లోనే డిమాండ్ ఎక్కువా? నయనతార విషయానికి వస్తే.. ప్రస్తుతం వరుస సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్న నయనతార.. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమా షూటింగ్లో బిజీగా ఉంది. అలాగే 'మూకుత్తి అమ్మన్ 2' సినిమా షూటింగ్లో కూడా బిజీగా ఉంది. ఈ సినిమాకి సుందర్ సీ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. సుమారుగా వందకోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ లో కూడా ఆయనకు సోదరిగా నటిస్తోంది. అంతేకాదు మమ్ముట్టి, మోహన్ లాల్, ఫహద్ ఫాజిల్ కాంబినేషన్ లో వస్తున్న మలయాళ చిత్రం పేట్రియాట్ లో కూడా నయనతార నటిస్తున్నారు. ఇలా వరుస సినిమాల షెడ్యూల్ బిజీ కారణంగా ఆమె ఇంటి వెలుపలే ఉన్నారు. ఇలాంటి సమయంలోనే నయనతార ఇంటికి బాంబు బెదిరింపులు రావడం వైరల్ గా మారుతోంది. ఏది ఏమైనా మొన్న త్రిష.. నేడు నయనతార ఇలా హీరోయిన్స్ ను టార్గెట్ చేస్తూ బాంబు బెదిరింపు కాల్స్ రావడం పలు అనుమానాలకు తెరలేపింది.



# కోలీవుడ్ లో 'క'కు నో థియేటర్స్.. అబ్బవరం మరోసారి ఇలా..

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లిస్ట్ లో కచ్చితంగా ఉండే కిరణ్ అబ్బవరం.. గత ఏడాది క మూవీతో సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాతో ఒక్కసారిగా తన రూట్ ను మార్చారు. వరుస చిత్రాలు లైన్ లో పెట్టారు. అనేక సినిమాల్లో నటిస్తూ బిజీ బిజీగా కూడా గడుపుతున్నారు. అయితే క మూవీ ప్రమోషన్స్ లో తమిళనాడులో తన సినిమాకు థియేటర్స్ ఇవ్వలేదని అప్పుడు చెప్పిన సంగతి విదితమే. తమిళనాడులో అసలు తెలుగు షోలు వేయడానికి స్క్రీన్లు ఇవ్వలేదని తెలిపారు. వాళ్లు ఎలాంటి మొహమాటం లేకుండా మన హీరోలకు థియేటర్లు ఇవ్వలేదని అన్నారు. కానీ తెలుగులో కోలీవుడ్ మూవీలు రిలీజ్ అవుతున్నాయి. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? విడుదలవ్వడమే కాదు.. పెద్ద సంఖ్యలో థియేటర్స్ అందుకుంటున్నాయి. ఇప్పుడు ఆ విషయంపై మరోసారి మాట్లాడారు కిరణ్ అబ్బవరం. ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ రంగనాథన్ లాంటి తమిళ నటుడికి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు దొరుకుతున్నాయని ఎగ్జాంపుల్ గా చెప్పారు. ఆయన నటించిన సినిమాలకు ఫుల్ గా దొరుకుతున్నాయని అన్నారు. కానీ తాను నటించిన సినిమాను తమిళనాడులో రిలీజ్ చేయాలంటే మాత్రం థియేటర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అది తనకు బాగా తెలుసని అన్నారు. ఎందుకంటే తాను క సినిమాను రిలీజ్ చేయాలని అనుకున్నప్పుడు, వాళ్ళు వేరే హీరోస్ కు థియేటర్స్ లేవని ఓపెన్ గా చెప్పినట్లు తెలిపారు. ఇప్పుడు ఆయన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? దీంతో పలువురు నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. కిరణ్ అబ్బవరం వ్యాఖ్యలకు మద్దతుగా నిలుస్తున్నారు. ఆయన చెప్పింది నిజం లాగా అనిపిస్తుందని అంటున్నారు. దీనిపై టాలీవుడ్ పెద్దలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. తెలుగు వాళ్ళు అన్ని భాషల హీరోలను ఆదరిస్తున్నారని, కానీ మన హీరోలకు  ఇప్పుడు ఆ విషయంపై మరోసారి మాట్లాడారు కిరణ్ అబ్బవరం. ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ రంగనాథన్ లాంటి తమిళ నటుడికి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు దొరుకుతున్నాయని ఎగ్జాంపుల్ గా చెప్పారు. ఆయన నటించిన సినిమాలకు ఫుల్ గా దొరుకుతున్నాయని అన్నారు. కానీ తాను నటించిన సినిమాను తమిళనాడులో రిలీజ్ చేయాలంటే మాత్రం థియేటర్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అది తనకు బాగా తెలుసని అన్నారు. ఎందుకంటే తాను క సినిమాను రిలీజ్ చేయాలని అనుకున్నప్పుడు, వాళ్ళు వేరే హీరోస్ కు థియేటర్స్ లేవని ఓపెన్ గా చెప్పినట్లు తెలిపారు. ఇప్పుడు ఆయన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీ థియేటర్స్ లో రిలీజ్ కానుంది. జైన్స్ నాని తెరకెక్కించిన ఆ సినిమాను రాజేష్ దండ, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్?






ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో 'తమిళ వెట్రి కళగం' అనే కొత్త పార్టీ పెట్టి రాజకీయాల్లోకి అరంగేట్రం చేశాడు తమిళ టాప్ స్టార్ విజయ్. కానీ ఆయనకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఉత్సాహంగా రాజకీయ సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్న వేళ.. కరూర్ అనే ప్రాంతంలో ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుని నలభై మంది దాకా ప్రాణాలు కోల్పోవడంతో విజయ్ తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నాడు. ఈ విషయంలో విజయ్‌నే కొంతమంది తప్పుబడుతుండగా.. ఇందులో ప్రభుత్వ వైఫల్యం, కుట్ర కోణం గురించి కూడా రకరకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ జనాల్లో అయితే ఎక్కువమంది విజయ్‌కి అనుకూలంగానే ఉన్నారు. ఇలాంటి టైంలో లోకనాయకుడు కమల్ హాసన్ తనయురాలు, హీరోయిన్ శ్రుతి హాసన్.. పెట్టిన ఇన్స్టా పోస్టు చర్చనీయాంశంగా మారింది. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? రక్తం పులుముకుని ఉన్న తెర మీద "ఒక జోకర్ జోకర్ లాగే ప్రవర్తించినపుడు అతణ్ని నిందించకండి. సర్కస్‌కు వెళ్లినందుకు మిమ్మల్ని మీరు నిందించుకోండి" అని రాసి ఉన్న కొటేషన్‌ను శ్రుతి తాజాగా ఇన్స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్టు చేసింది. అంతే కాక "నిజమైన పదాలు ఎప్పుడూ బయటికి మాట్లాడం' అనే కామెంట్‌ను కూడా అందులో జోడించింది. శ్రుతి ఏ ఉద్దేశంతో ఈ పోస్టు పెట్టిందో కానీ.. దీన్ని విజయ్‌కి రిలేట్ చేసి కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. విజయ్‌ని జోకర్ అని శ్రుతి అభివర్ణించిందని.. అతడి సభను సర్కస్‌గా పేర్కొందని.. ఆ సభకు వెళ్లడమే జనం తప్పు అన్నది ఆమె ఉద్దేశమని నెటిజన్లు సూత్రీకరిస్తున్నారు. ఐతే శ్రుతి మామూలుగా అంత హార్ష్ కామెంట్స్ చేసే రకం కాదు. వివాదాల జోలికి వెళ్లదు. తన తండ్రి కమల్ హాసన్ రాజకీయాల్లో ఉన్నా లేనట్లు ఉన్నారు. ఐతే ఆయన ప్రస్తుతం అధికారంలోకి ఉన్న డీఎంకేకు మద్దతుగా నిలుస్తుండడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న విజయ్‌కి శ్రుతి కౌంటర్ ఇచ్చిందేమో అనే జనాలు అర్థం చేసుకుంటున్నారు. కానీ ఇందులో ఎంత వరకు నిజం ఉందో శ్రుతికే తెలియాలి. ఈ పోస్టు వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆమె వివరణ ఇస్తుందేమో చూడాలి.

# చిరు న్యూ లుక్.. బరువు తగ్గారా?





టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ ఫోటో షూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారిన విషయం తెలిసిందే. రోజురోజుకు మరింత యంగ్ గా మారిపోతున్న చిరు.. తాజాగా కొత్త ఫోటో షూట్ తో మరోసారి వార్తల్లో నిలిచారు. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ తో మెగాస్టార్.. వింటేజ్ డేస్ ను గుర్తుకు తెచ్చారని చెప్పాలి. బ్లాక్ గ్లాసెస్ ధరించిన చిరు.. సూట్, బూట్ తో అందరినీ ఆకట్టుకున్నారు. మరో పిక్ లో క్రీమ్ కలర్ అండ్ రెడ్ కలర్ అవుట్ ఫిట్ తో ఒక్కసారిగా షాక్ ఇచ్చారు. తన హెయిర్ స్టైల్ ను కంప్లీట్ గా మార్చిన ఆయన.. తన స్వాగ్ తో మెప్పింటారు. క్లాసీ లుక్ కు మెగా ఫ్లేవర్ యాడ్ చేసి అదరగొట్టారు. 70స్ లో 30స్ యువకుడిగా కనిపిస్తూ ఫీస్ట్ ఇచ్చారని చెప్పాలి. ఒకే ప్లేస్ లో ఇద్దరు స్టార్ హీరోస్.. ఎక్కడ, ఎందుకో తెలుసా? దీంతో చిరు కొత్త ఫోటో షూట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తున్నాయి. అదే సమయంలో కొత్త చర్చకు కూడా దారి తీశాయి. 70 ఏళ్ల ఏజ్ లో చిరు.. కొత్త దశకు సిద్ధంగా ఉన్నారనే సందేశాన్ని పంపుతున్నట్లు అనిపిస్తోంది. అయితే ఇప్పుడు చిరంజీవి బరువు తగినట్లు కూడా అనిపిస్తోంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో వరుస సినిమాలతో దూసుకుపోతున్న చిరు.. ఇప్పుడు రోల్స్ డిమాండ్ కోసం వెయిట్ తగ్గినట్టు ఉన్నారని అనేక మంది సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. వరుసగా వర్కౌట్స్ తో ఫిట్ గా కనిపిస్తున్నారని అంటున్నారు. తన స్వాగ్ తో ఇప్పటికీ ఆడియన్స్ ను అలరించాలనే ఉద్దేశంతో ఉన్నారని చెబుతున్నారు. విజయ్‌కి శ్రుతి హాసన్ పంచ్? అయితే చిరంజీవి.. త్వరలో మన శంకర వరప్రసాద్ గారు మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు చివరి దశలో ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ మూవీ అప్డేట్స్ లో ఇప్పటికే చిరు.. ఎవర్ గ్రీన్ గా కనిపించారు. అదే సమయంలో వచ్చే ఏడాది సమ్మర్ లో విశ్వంభర మూవీతో సందడి చేయనున్నారు. సోషియో ఫాంటసీ డ్రామాగా బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యమవడం వల్ల 2026 వేసవికి వాయిదా పడింది. అందులో కూడా చిరు వింటేజ్ లుక్ లో కనిపించనున్నట్టు తెలుస్తోంది. మరి తన అప్ కమింగ్ మూవీస్ లో మెగాస్టార్.. ఫ్యాన్స్ కు మంచి ఫీస్ట్ ఇచ్చేలా మాత్రం ఉన్నారు.

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDYon behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.co